

గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నవీన్‌రావు

# సమగ్రాభివృద్ధి రెడ్యానాయక్‌తోనే సాధ్యం

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు**

మరిపెడ, నవంబర్ 18 : డోర్నకల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌తోనే సాధ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. శనివారం పట్టణ కేంద్రానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సుభిక్షమైన పాలనలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. అన్నదాతలకు అన్నీతానై సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్ ఉచిత విద్యుత్, రైతుబంధు, రెండు పంటలకు సమృద్ధిగా సాగునీరు అందజేస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో అణునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మరిపెడ, డోర్నకల్ పట్టణ కేంద్రాలను పురపాలిక కేంద్రాలుగా ఏర్పాటు చేసి, రూ. 200 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మరిపెడ పట్టణ కేంద్రంలో రూ.36 కోట్లతో వంద పడకల అసుపత్రితో మెరుగైన వైద్యం ప్రజలకు అందనుందన్నారు. నియోజకవర్గంలో స్థానికేతరులకు స్థానం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలిక చైర్ పర్సన్ గుగులోత్ సింధూరాకుమారి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి,కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, మాచర్ల భద్రయ్య పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో రెడ్యా గెలవడం ఖాయం

- బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేశ్ రెడ్డి
- ఇంటింటా ప్రచారం చేసిన నాయకులు, కార్యకర్తలు



గుండెపూడిలో ప్రచారం చేస్తున్న డీఎస్ రవిచంద్ర

మరిపెడ, నవంబర్ 18 : బీఆర్‌ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలిపించాలని కోరుతూ మున్సిపల్ కేంద్రంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య కుట్రదారుల పాలనలో దోపిడీకి గురైన తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు మెరుగైన పాలన అందించడం లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని కాపాడుకుంటేనే సంక్షేమం కొనసాగుతుందన్నారు. గిరిజన తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి, స్వయం పాలన అందజేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. జాతీయ రాజకీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లు తమ స్థాయిని మరిచి మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణలో అందుతున్న సంక్షేమం పథకాలు దేశంలో ఎక్కడ అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలిక చైర్మన్ గుగులోత్ సింధూరాకుమారి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు పానుగోత్ రాంలాల్, ఉప్పల నాగేశ్వరరావు, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌కు అండగా ఉందాం

**బీఆర్‌ఎస్ యువనేత డీఎస్ రవిచంద్ర**

14 ఏళ్ల పాటు సీఎం కేసీఆర్ అలుపెరగని పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించారని బంగారు తెలంగాణ సాధనకు భీజం వేసిన కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉందని యువనేత, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర అన్నారు. శనివారం మండలంలోని గుండెపూడి గ్రామంలో స్థానిక సర్పంచ్ నూకల కిషన్ రెడ్డితో కలిసి ఇంటింటా ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శనీయమన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో రూ.400కు వంట గ్యాస్, ఇంటింటికీ సన్నబియ్యం, రూ. 16 వేల రైతుబంధు, రూ.5 లక్షల సీఎం కేసీఆర్ బీమా తదితర సంక్షేమ పథకాలు అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. తెలంగాణ యువతకు బంగారు బాట వేసేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి విశేషమైందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికల ముందు మాత్రమే కనిపిస్తారన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి అండగా నిలవాలన్నారు.



మరిపెడలో ప్రచారం చేస్తున్న నరేశ్‌రెడ్డి

## ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **తేజావత్ లక్ష్మణ్, వయస్సు** : 46సం||లు, తండ్రి : తేజావత్ భావ్‌సింగ్, **వృత్తి** : ఆటో డ్రైవర్, **నివాసం** : ఇ.నెం. 1-1-20/1/A, బంకట్ సింగ్ తండ, డోర్నకల్ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

పురపాలక సంఘం, డోర్నకల్ మండలం, మండల పరిషత్తు డోర్నకల్, జిల్లా, జిల్లా పరిషత్ మహబూబాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్ సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల డోర్నకల్ పట్టణములో మున్సిపల్ డోర్ నెం. 1-1-20/1/A, (PTIN No. 1213104407) నకు సంబంధించిన RCC కప్పు గల గృహ నిర్మిత విస్తీర్ణము : 253.00 చ||ఫీట్లు **డాక్యుమెంట్ నెంబర్ : 11995/2023,** గృహముతో సహా స్థల వైశాల్యం 92.00 చ||గ|| లు సమము 76.9 చ||మీ|| (Location : Bankat Singh Thanda) గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : మున్సిపాలిటి రోడ్డు,**పడమర** : తేజావత్ భావ్ సింగ్ గారి గృహము, **ఉత్తరం** : చక్రవర్తి గారి వ్యవసాయ భూమి, **దక్షిణము** : మున్సిపాలిటి రోడ్డు.

**జి.హరేందర్ రెడ్డి**

అడ్వకేట్, ఖమ్మం., సెల్ : 9848022542

# ఓటు హక్కును బాధ్యతగా ఉపయోగించుకుందాం

**జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్**




మై ఓటు మై ప్రైడ్ బెలూన్‌ను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ డేవిడ్

మహబూబాబాద్, నవంబర్ 18 : ఓటు హక్కును సామాజిక బాధ్యతగా గుర్తుంచుకొని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం డేవిడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. నిర్వహిస్తున్న ఓటర్ల చైతన్యం, అవగాహనలో స్వీప్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 'మై ఓటు మై ప్రైడ్' బెలూన్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ఎన్ని పనులున్నా నవంబర్ 30న నిర్వహించే శాసనసభ ఎన్నికల్లో వినియోగించుకోవాలని చెప్పారు. అదే విధంగా 30న ప్రభుత్వ సెలవుగా ప్రకటించిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని తెలిపారు. అందరూ ఓటు హక్కు వినియోగించుకుంటేనే 100 శాతం అవుతుందన్నారు. దీంతో సమాజంలో ప్రజాప్రతినిధుల నుంచి ప్రజలకు మంచి సేవ అందుతుందన్నారు. పట్టణాల్లో ఓటింగ్ శాతం తగ్గిందని, అది పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలను చేపట్టి ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థిపై కేసు నమోదు

నర్సింహులపేట, నవంబర్ 18: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ పాఠశాలతో పాటు వివేకానంద విగ్రహం, విద్యుత్ స్తంభానికి వాల్ పోస్టర్లు అంటించిన డోర్నకల్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి భూక్యా సంగీతపై కేసు నమోదు చేసినట్లు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ రాజలింగం శనివారం తెలిపారు. ఎన్నికల నియమాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి కేశవరావు, సిబ్బంది యాకన్న ఉన్నారు.

## Form C-1
## PUBLICATION

As per the Judjemnt Dated 25 th September 2018 of Hon'ble Supreme Court in W.P (civil)no.536/2011 (Public intrest foundation&ors VS Union of India & Anr

Name and Adress of Candidate : **DHARAMSOTH REDYA NAIK**
**H.No.2-251/B, MANCHYA THANDA, UGGAMPALLY VILLAGE, CHINNAGUDUR MANDAL, MAHABUBABAD DISTRICT, TELANGANA STATE - 506315**

Name of the Political Party : **Bharat Rashtra Samithi**

Name of the Election : **Genral Election to TSLA -2023**

Name of The Constituency : **101 DORNAKAL(ST).**

I **DHARAMSOTH REDYA NAIK**, a Candidate for the above mentioned election declare for public information the fallowing details about my criminal antecedents.

| Sl. No. | Pending Criminal Cases | | | Details about cases of conviction for Criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of The Court | Case no and Status of Case | Sections (S) of Acts Concerned and Brief description of offence(S) | Name of Court & Date(S) of order(S) | Description of offence(s) Punishment imposed |
| 1 | NIL | NIL | NIL | 2nd MM Court (Railway), Secunderabad | 174 "A" OF Railway Act and Obstruction running Trains. Penalty Rs.2000/- |
| 2 | NIL | NIL | NIL | NIL | NIL |

In the case of election to council of state or election to legislative Council MLA's, mention the election concerned in place of Name of constituency.

**DHARAMSOTH REDYA NAIK.**
DORNAKAL(ST), 101 Candidate.

Sd/-
**K. KESAVA RAO**
Advocate, Mahabubabad.